31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శుక్రవారం 10 అక్టోబర్ 2025 పేజీలు : 8

## జగిత్యాలలో మొదలైన నామినేషన్లు

- నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద బందోబస్తు
- పర్యవేక్షిస్తున్న ఉన్నతాధికారులు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 9 :** మొదటి విడతలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నామినేషనల స్వీకరణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇందు కోసం ఆయా కేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. గురువారం జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి ప్రారంభమైంది. గురువారం నుండి నామినేషన్లు స్వీకరించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు మొదటి విడత ఎన్నికలు జరుగుతున్న జగిత్యాల జిల్లాలోని10 మండలాల ఎంపిడివో కార్యాలయాల్లో అధికారులు నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కాగా నామినేషన్ల కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా పోలీసు యంత్రాంగం భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది.

### ఉదయాన్నే.. ఉరకలెత్తిన ఉత్సాహం...

## సాయంత్రం.. తీవ్ర నిరాశ...

- స్థానిక ఎన్నికలపై హై కోర్టు స్టేతో రాజకీయ శ్రేణుల్లో నైరాశ్యం

**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

స్థానిక ఎన్నికల వ్యవహారం కోర్టుకెక్కడం, కోర్టులో కేసు ఉండగానే..మరోవైపు ప్రభుత్వం హడావిడిగా ఎన్నికల షెడ్యూల్,నోటిఫికేషన్ విడుదల చేయడం,రాజకీయ పార్టీలు ఉత్సాహంగా ఎన్నికలకు సన్నద్ధం కావడం,హైకోర్టు స్టే ఇవ్వడంతో..నిరాశ చెందడం కనిపించింది.రిజర్వేషన్ల వ్యహారంపై ఇప్పటికే హైకోర్టులో ఉన్నందున సుప్రీం కోర్టుకు ఎందుకు వచ్చారని?ఇది హైకోర్టులోనే తేల్చుకోవాలని సుప్రీంకోర్టు చెప్పింది. హైకోర్టు లో బుధవారం వాదనలు నడిచాయి. కోర్టు ఏం చెబుతుందోననే ఉత్కంఠ. కానీ గురువారం హైకోర్టు ఇచ్చే ఆదేశాలపై మరోసారి అందరి ఉత్కంఠ. చివరకు హైకోర్టు ఎన్నికలపై స్టే ఇచ్చింది. దీంతో మరో నెలరోజుల తర్వాతే ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఐతే... బిసిలకు 42 శాతం రిజర్వేషన్ పై హైకోర్టు ఏం చెబుతుంది? ప్రభుత్వం ఎలా స్పందిస్తుంది? ప్రభుత్వం తరపున ఎలాంటి వివరణలు కోర్టుకు సమర్పిస్తారు?అనే చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతోంది.నిజానికి స్థానిక సంస్థల పదవీ కాలాలు ముగిసి చాలా కాలమైంది. పదవీకాలం ముగియగానే ఎన్నికలు జరగాల్సివుంది. కానీ ప్రభుత్వం ఎన్నికల కమిషన్ స్థానిక ఎన్నికలపై ఆలస్యం చేసాయి.తీరా ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చినా బిసి రిజర్వేషన్ల జీవో వివాదాన్ని రాజేసింది. చివరకు కోర్టు నాలుగు





వారాల స్టే ఇచ్చింది. ఐతే హైకోర్టు బిసి రిజర్వేషన్ల జీవోకు పచ్చజెండా ఊపుతుందా?లేక పాత రిజర్వేషన్లు కొనసాగుతాయా? అన్నది చర్చనీయాంశం అయింది. ఒకవేళ బిసి రిజర్వేషన్ల జీవో అమలు కాకపోతే..ఆయా ఎంపిటిసి,జెడ్పిటిసి స్థానాల రిజర్వేషన్లు కూడా మారనున్నట్లు తెలుస్తోంది.

**రాజకీయ శిబిరాల కిటకిట**

ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో గురువారం హుజురాబాద్ లో కాంగ్రెస్, బి ఆర్ ఎస్ శిబిరాలు కిటకిటలాడాయి. బి ఫారాల కోసం ఔత్సాహికులు ఇటు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, అటు వొడితల ప్రణవ్ శిబిరాలు కిటకిటలాడాయి. ఆయా మండలాల నుండి టికెట్ల కోసం 2లో

### పకడ్బందీగా స్థానిక సంస్థల

## ఎన్నికల నామినేషన్ల స్వీకరణ



- స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ పమేలా సత్పతి

**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 9 :** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మొదటి దశలో జిల్లాలోని హుజురాబాద్ రెవిన్యూ డివిజన్ పరిధి లో గల ఆరు మండలాల్లో జడ్పిటిసి, ఎంపిటిసిఎన్నికలనామినేషన్ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. 6 జెడ్పిటిసి, 70 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు స్వీకరిస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గురువారం శంకరపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న ఎంపీటీసీ, జడ్పిటిసి నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, నామినేషన్ స్వీకరణ కేంద్రాలను పరిశీలించి రిటర్నింగ్ అధికారులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి 2లో

## పకడ్బందీగా స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల స్వీకరణ


- ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు
- స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఆక్టోబర్ (09) :** స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కాగా  మొదటి విడతగా 10 జెడ్పిటిసి, 108 ఎంపీటీసీ స్థానాలకు ఎలక్షన్లు జరగనున్నాయి.ఈ నేపథ్యంలో గురువారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అధి కారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలోని 10 జడ్పిటిసి స్థానాలకు, 108 ఎంపిటిసి స్థానాలకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ నామినేషన్ల ప్రక్రియ జరుగుతున్న తీరును ఇబ్రహీం పట్నం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను సందర్శించి వివరాలు అడిగి తెలుసు కున్నారు.ఎలాంటి పొరపాట్లు జరగ కుండా నామినేషన్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో 10 జడ్పిటిసి, 108 ఎంపీటీసీ స్థానాలకు మొదటి విడత ఎన్నికలు నిర్వహించేందుకు నేటి నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభ మైందన్నారు.మూడు రోజులపాటు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. చివరి రోజు ఎక్కువ మంది అభ్యర్థులు నామినేషన్లు వేసే అవకాశం ఉన్నందున అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. చివరి వరకు వేచి చూడకుండా ముందుగానే నామినేషన్లు వేసుకోవాలని అభ్యర్థులను కోరారు.చివరి సమయంలో ఏదైనా పొరపాటు జరిగితే 2లో

## క్రిప్టో పేరుతో మోసం చేసిన ఇద్దరి అరెస్టు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 9 :** మెటా ఫండ్ క్రిప్టో కరెన్సీ పేరుతో అమాయకులను బురిడీ కొట్టించి పెద్ద ఎత్తున వారితో పెట్టుబడులు పెట్టించి మోసానికి పాల్పడిన ఘటన జగిత్యాల జిల్లాలో చోటు చేసుకుంది.కొడిమ్యాల పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఈ కేసులో అదే గ్రామానికి చెందిన సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, వీరబత్తిని రాజు అనే ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసి గురువారం రిమాండ్‌కు తరలించి నట్లుగా తెలిసింది. మరోవైపు ఈ మెటా ఫండ్ క్రిప్టో మోసంలో జగిత్యాల జిల్లా కేంద్రానికి ఒక ఫోటోగ్రాఫర్ కీలకంగా చెందిన వ్యవహరించినట్లు తెలిసింది. సదరు ఫోటోగ్రాఫర్ కు ఉన్న పరిచయాలతో జిల్లాలో ఉన్న ప్రముఖ వైద్యులు, ప్రభుత్వ ఉద్యోగులు పలువురు రాజకీయ నాయకులతో సైతం పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టించినట్లు ఆరోపణలు ఉన్నాయి.



కొడిమ్యాల పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసులో సదరు ఫోటోగ్రాఫర్ పై సైతం అభియోగాలు నమోదు అయినట్లుగా తెలిసింది. ఈ క్రమంలో సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు కోట్లలో జరిగిన అక్రమ పెట్టుబడులు మోసాలపై రహస్యంగా విచారిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. గురువారం సాయంత్రం జగిత్యాల పట్టణంలోని నిందితుడు ఇంట్లో పోలీసులు సోదాలు నిర్వహించారు. సదరు ఫోటోగ్రాఫర్ కు రాజకీయంగా పలుకుబడి ఉండడంతో పోలీసులపై రాజకీయ ఒత్తిడి పెడుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఒకవేళ రిమాండ్ చేయాల్సి వస్తే ఎలాంటి హడావుడి ప్రెస్ మీట్, ప్రెస్ నోట్ వంటివి లేకుండానే కానివ్వాలని జగిత్యాల నియోజకవర్గానికి చెందిన ఓ నాయకుడు ఒత్తిడి తీసుకొస్తున్నట్లుగా గుసగుసలు వినిపిస్తున్నాయి.

## పకడ్బందీగా స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల స్వీకరణ

**మొదటి పేజీ తరువాయి...**పొరపాట్లకూ ఆస్కారం లేకుండా నిబంధనల ప్రకారం నామినేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.మొదటి విడత జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలకు ఈనెల 11వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. 12న నామినేషన్లు పరిశీలన, 15న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుంది. మొదటి విడత ఎన్నికలకు ఈ నెల 23న పోలింగ్, నవంబర్ 11న కౌంటింగ్ జరగనుంది.

## ఉదయాన్నే.. ఉరకలెత్తిన ఉత్సాహం... సాయంత్రం.. తీవ్ర నిరాశ...

**మొదటి పేజీ తరువాయి...**పెద్ద ఎత్తున కార్యకర్తలు అటు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి, ఇటు సింగాపురంలోని ప్రణవ్ నివాసానికి చేరుకున్నారు.నేతలు కూడా టికెట్ల కోసం తమ అనుచరులతో ఒత్తిడి పెంచారు.నిజానికి నామినేషలు వేసేందుకు రెండు రోజుల గడువు మాత్రమే ఉండడంతో అందరిలో ఉత్కంఠ నెలకొంది.కానీ చివరకు హైకోర్టు స్టేతో రాజకీయ వర్గాల్లో ఉత్సాహం నీరుగారిపోయింది.

**నేతల రిలాక్స్**


స్థానిక ఎన్నికలపై హై కోర్టు స్టే ఇవ్వడంతో నేతలు రిలాక్స్ అయ్యారు. ఉదయం ఉంది బిజీబిజీగా గడిపిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ నేత ప్రణవ్ బి ఫారాల కేటాయింపు విషయంలో విరామం ప్రకటించారు. అదే సమయంలో తమ పార్టీ అభ్యర్థుల ఎంపిక విషయంలో మరింత సూక్ష్మంగా కసరత్తు చేసేందుకు వారికి సమయం దొరికినట్లయింది. ఏదిఏమైనా తదుపరి హైకోర్టు తీర్పుపై అందరి దృష్టి కేంద్రీకృతమైంది.

## పకడ్బందీగా స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల స్వీకరణ

**మొదటి పేజీ తరువాయి...**నామినేషన్ తిరస్కరణకు గురవుతుందని అందుకని అభ్యర్థులు ముందుగా జాగ్రత్త వహించాలన్నారు.ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని అభ్యర్థులకు ఏమైనా సలహాలు, సందేహాలు ఉంటే అక్కడ సంప్రదించాలని సూచించారు.అక్టోబర్ 9వ తేదీ నుండి 11వ తేది వరకు ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, మొదటి విడత ఎన్నికలు అక్టోబర్ 23వ తేది న పోలింగ్, నవంబర్ 11 న కౌంటింగ్ ఉంటుందని తెలిపారు.ఈ పరిశీలనలో కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజా గౌడ్, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీవో లు జీవాకర్ రెడ్డి,శ్రీనివాస్, ఎంపీడీఓ మహమ్మద్ సలిం,తహశీల్దార్ వరప్రసాద్ లు సంబంధిత అదికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా పిడిఎస్ రైస్ తరలిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు

**-మూడున్నరక్వింటాల పిడిఎస్ రైస్ స్వాధీనం**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 09 :** అక్రమంగా పిడిఎస్ రైస్ తరలిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు చేసి మూడున్నరకింటల పిడిఎస్ రైస్ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు.తేదీ 09- 10 -2025 గురువారం రోజున మధ్యాహ్నం 3:30 గంటలకు ఎస్ఐ రాహుల్ రెడ్డి వచ్చిన నమోదైన సమాచారం పై వెంకటాపూర్ గ్రామంలో ఒక ఇంటిలో అక్రమంగా కొంత పిడిఎఫ్ రైస్ నిలువచేసి ఉన్నారని సమాచారం రాగా వెంటనే ఎల్లారెడ్డిపేట ఎస్సై వెంకటాపూర్ గ్రామానికి చేరుకొని అక్కడ, పంతంగి ఎల్లయ్య ఇంటివద్ద, ముచ్చర్ల జంగయ్య తండ్రి జంగయ్య, వయసు 45 సంవత్సరాలు కులం గంగిరెద్దుల నివాసం బావ సాయి పేట కోనరావుపేట మండలం ప్రస్తుతం వెంకటాపూర్ గ్రామంలో నివాసం ఉంటున్నా అతను వెంకటాపూర్ గ్రామంలో లబ్ధిదారుల వద్ద నుండి తక్కువ ధరకు పిడిఎస్ రైస్ కొనుగోలు చేసి దానిని తిరిగి అధిక ధరకు గుర్తు తెలియని వారికి కామారెడ్డిలో అమ్ముకొని అధిక లాభాలు పొందుతున్నారని తెలుపగా వెంటనే అతని వద్ద ఉన్న 3.5 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకొని అతని పిఎస్ తీసుకొని వచ్చి అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు.

# వెల్నెస్ సెంటర్ కోసం భవనాలను పరిశీలించిన ఎంపీ డా. కావ్య

**చురకలు విలేఖరి,వరంగల్, అక్టోబర్, 09 :** సెంటర్ ఏర్పాటుకు సీజీహెచ్ఎస్ అడిషనల్ డైరెక్టర్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య వరంగల్ నగరంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు మెరుగైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్ (సీజీహెచ్ఎస్) వెల్నెస్ సెంటర్ స్థాపనకు కృషి చేస్తున్న వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గురువారం స్వయంగా క్షేత్రస్థాయి లో భవనాలను పరిశీలించారు.ఇటీవల కలెక్టర్, వరంగల్ మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులతో పలు భవనాలను పరిశీలించి,ఎంపిక చేసిన భవనాల వివరాలను ఎంపీ డా. కావ్య హైదరాబాదులోని సిజీహెచఎస్ అడిషనల్ డైరెక్టర్ రోహిణి గారికి తెలియజేస్తూ, సెంటర్ ఏర్పాటుకు



అనువైన భవనాల ఎంపికను త్వరిత గతిన పూర్తి చేయాలని సీజీహెచ్ఎస్ డైరెక్టర్‌కి సూచించారు.ఈ క్రమంలో గురువారం సీజీహెచ్ఎస్ అడిషనల్ డైరెక్టర్ రోహిణి హనుమకొండ చేరుకుని ఎంపీ డా. కడియం కావ్యతో కలిసి పలు ప్రభుత్వ భవనాలను పరిశీలించారు. హనుమకొండలోని కాజీపేట డివిజన్ మున్సిపల్ కార్యాలయం, దూరదర్శన్ కార్యాలయంతో పాటు వసతి గృహం, వరంగల్ పాత కలెక్టర్ వసతి గృహం, కుడా కార్యాలయాలను సందర్శించి వాటి స్థితిగతులు, సౌకర్యాలు, విస్తీర్ణం వంటి వివరాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీ డా. కావ్య అధికారులు, ఇంజనీర్లతో కలిసి సెంటర్‌కు అవసరమైన మౌలిక వసతులపై చర్చించారు. భవనం ఎంపిక ప్రక్రియను తక్షణం పూర్తి చేసి సెంటర్ ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని సిజీహెచ్ ఎస్ అధికారుల కు ఎంపీ డా.కడియం కావ్య సూచించారు.తరువాత హనుమ కొండలోని కనకదుర్గ కాలనీలోని ఎంపీ కార్యాలయంలో పెన్షనర్లు డా.కడియం కావ్యను కలిసి సీజీహెచ్ఎస్ వెల్నెస్ సెంటర్ మంజూరుకు చేస్తున్న కృషికి కృతజ్ఞతలు తెలిపారు. వెంటనే భవనాల పరిశీలనకు సిజీహెచ్ ఎస్ డైరెక్టర్ తో ముందడుగు వేయడంపై ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డిఎం హెచ్ ఓ డా.అప్పయ్య, సి జి హెచ్ ఎస్ అధికారులు, ఇతర అధికారులు బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సంపత్ రావు గారు ,విజయ వడ్నాలగారు, వేణుగోపాల్ రావు , మక్బుల్ హుస్సేన్ , సుదర్శన్ రెడ్డి , ఎజాస్ ఉల్లా , హుస్సేన్ , సీతారామారావు , తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై తేటతెల్లమైన రాజకీయ కుట్ర

**-ఉద్యమిస్తే తప్ప బీసీ లకు న్యాయం జరగదేమో?**

**-హై కోర్టుస్టేతో బీసీ ఆశావహుల ఆశలు గల్లంతు**

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, అక్టోబర్ 9 :** రాష్ట్రంలో 57.6 శాతం ఉన్న బీసీ సామాజిక వర్గానికి 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ స్థానిక ఎన్నికలకు పోవడంతో రిజర్వేషన్ ప్రభుత్వ జిఓ 9ను వ్యతిరేకిస్తూ రెడ్డీ జాగృతికి చెందిన మాదవరెడ్డి హై కోర్టు లో పిటిషన్ వేయడంతో బుధ, గురు వారాల్లో విచారణచేపట్టిన ధర్మాసనం బీసీ ప్రత్యేకరిజర్వేష న్ జిఓ9 పై స్టే ఇవ్వడంతోఎన్ని కల ప్రక్రియకు బ్రేక్ పడడంతో బీసీ రిజర్వేషన్ ఆశావహుల ఆశలు గల్లంతయ్యాయి.గత నెల 29న, స్థానిక ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల నిర్వాహనకు ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకటించి,ఈ నెల 8 న,హైకోర్టులోవిచారణఉండడం తో 9న,నోటిఫికేషన్ విడుదల చేయడానికి నిర్ణయించింది.బుధవారం విచారణ అనంతరం గురువారంకు విచారణ వాయిదా వేస్తూ,నోటిఫికేషన్ పై ఎలాంటి అభ్యంతరం చెప్పక పోవడం తో గురువారం ఈసి నోటిఫికేషన్ తోపాటు ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మొదలు పెట్టింది.కాని గురువారం విచారణ అనంతరం హై కోర్టు ధర్మాసనం జిఓ పై స్టే ఇవ్వడంతో ఎన్నికల ప్రక్రియకు బ్రేక్ వేసి ప్రభుత్వానికి షాక్ ఇచ్చింది. నోటిఫికేషన్‌తో పాటుమొదటివిడత నామినేషన్ల ప్రక్రియ మొదలు కావడం తో అక్కడక్కడ కొన్ని నామినేషన్లు కూడా వేసినట్లు తెలుస్తుంది.ఎన్నికల ప్రక్రియ కు ముందే కోర్టు స్టే ఇస్తే ఈ గందర గోళం ఉండేది కాదు,ఎన్నికల షెడ్యూల్ తో పాటు రిజర్వేషన్లు ప్రకటిం చడంతో ఆశావహులు గతవారం రోజులుగా పోటీకి సిద్దమౌతూ ప్రజల మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టి కొంత ఖర్చుల పాలయ్యారు. 42శాతంబీసీ రిజర్వేషన్లతోనే స్థానికఎన్ని కలకు పోవాలని నిర్ణయించుకున్న ప్రభుత్వం శాస్త్రీయంగా ముందు నుంచే రిజర్వేషన్ చట్టం చేయడానికి చర్యలు తీసుకుంటే బాగుండేది,రిజర్వే షన్లు బీసీ కులగణన డెడికేషన్,రిజర్వేషన్ పెంపు సవరణ బిల్లు ఆమోదం,చట్టం చేయడానికి అన్నిరకాల న్యాయ పరమైన చిక్కులు లేకుండా చర్యలు తీసుకున్న పిదపనే ఎన్నికలకు వెళ్ళాల్సింది. ఇప్పటికే రెండేళ్లుగా స్థానిక సంస్థల కుఎన్నికలునిర్వహించక పోవడంతో సర్పంచులు లేక నిధులు రాక,గ్రామాల్లో ప్రజలు తీవ్ర సమస్యల తో ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో వీది లైట్లు, డ్రైనేజీపూడిక, వర్షాకాలం బ్లీచింగ్ చల్లే పరిస్థితిలేక పోవడం విడ్డూరం.గ్రామాల్లో పారిశుధ్యం పడకేసి పట్టించుకునే ప్రజాప్రతి నిదులులేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఇలాంటి పరిస్థితిలో స్థానిక ఎన్నికలు జరపడం అత్యంత అవసరం.బీసీలకు 42శాతం రిజర్వే షన్లకు కట్టుబడి ఉన్నామని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతుంటే, బిల్లు గవర్నర్ ఆమోదం పొందకుండా బిజెపి అడ్డు పడుతుందన్న విమర్శలు, బీసీలకు న్యాయం జరుగుతుంటే బిఆర్ఎస్ తట్టుకోలేక పోతుందని ఒకరిపై ఒకరువిమర్శలు చేసుకుంటూ రాజకీయ పార్టీలు కాలయాపన చేస్తున్నాయి తప్ప బీసీలకు న్యాయం చేయడానికి రాజకీ య పార్టీలు కలిసిరావడం లేదంటేనే బీసీ ల రిజర్వేషన్ల ను అడ్డుకోవడానికి రాజకీయ కుట్ర జరుగుతుందని అర్థమౌతుంది. పైకిచూడ బీసీలకు న్యాయం జరుగాలని కపటనాటకాలు ఆడుతూ అన్ని రాజకీయ పార్టీల్లోని అగ్రకుల సామాజిక వర్గాలు బీసీ రిజర్వేషన్ల పెంపు పట్ల విముఖంగానే ఉన్నట్లు తెలుస్తుంది. ఈ రకంగా చాలా కాలంగా బీసీ రిజర్వేషన్ లను తొక్కిపెడుతూనే వస్తున్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ తెరపైకి తేకుండా నిర్నీత గడువులో స్థానిక ఎన్నికలు జరిపితే ఏ గొడవ తలెత్తేది కాదేమో, కాని ఇంత రాద్ధాంతం జరిగాక పాత రిజర్వేషన్ల తో ఎన్నికలకువెళితే బీసీ సమాజం ఎట్టి పరిస్థితిలో ఒప్పుకునే పరిస్థితి లేదని తెలుస్తుంది. ఇంత గందరగోళం జరిగిన తర్వాత, హై కోర్టు తీర్పు అనంతరం బీసీ సమాజం తమ న్యాయమైన హక్కు కోసం ఉద్యమ బాట పట్టే పరిస్థితి నెలకొంది.దీనిని అర్థం చేసుకొని బీసీల కు న్యాయం జరగాలని కపటప్రేమ ఒలకబోస్తున్న అన్ని రాజకీయ పార్టీలు ఏకమై 42 శాతం బీసీ రిజర్వేషన్ల చట్టం తీసుకు రావడానికి చర్యలు చేపట్టాల్సిన అవ సరం ఉంది. లేకుంటే బీసీ రిజర్వేషన్ల ఉద్యమం తప్పదని తెలుస్తుంది.

# హుజురాబాద్లో వాకర్స్‌కు ఉచిత వైద్య శిబిరం

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, అక్టోబర్ 9 :**

హుజురాబాద్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో కరీంనగర్ మెడిక వర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు,పట్టణ ప్రజలకు గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆసుపత్రికి చెందిన వైద్యులు డాక్టర్ సురేష్, డాక్టర్ సురక్ష, వైద్య సిబ్బంది అనూష, హారిక శిబిరంలో పాల్గొని సుమారు 100కు పైగా ప్రజలకు ఉచితంగా బిపి, షుగర్ ఇతర పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సూత్రాలు వివరించారు. వయసును బట్టి ఆరోగ్య సూత్రాలు పాటించాలని ఆరోగ్యమే మహాభాగ్యం అని పెద్దలు చెప్తారని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు వైద్యుల సలహాలు సూచనలు పాటించాలని, ప్రతిరోజూ వ్యాయామం,వాకింగ్ చేయాలని




వైద్యులు కోరారు.ఈ కార్యక్ర మంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్,వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కే హరిప్రసాద్,ప్రధాన కార్యదర్శి ఎండి మతిన్,ఉపాధ్యక్షుడు మండల యాదగిరి,కోశాధికారి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి,అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు

**-జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి**



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, అక్టోబర్ 9 :** నిబంధనలు పాటించ కుంటే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి అన్నారు. గురువారం మెట్ పల్లి పట్టణంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులను, స్కానింగ్ సెంటర్లను జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ మేరకు డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్లు, ప్రైవేట్ హాస్పిటల్స్ ఖచ్చితంగా నిబంధనలు పాటించాలని నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా సీనియర్ రెసిడెన్స్ డాక్టర్ విధులు నిర్వహిస్తున్న స్కానింగ్ సెంటరలకు హెచ్చరిక నోటీసులు జారీ చేస్తూ మూసివేసినట్లు తెలిపారు. స్కానింగ్ సెంటర్లలో రిజిస్ట్రేషన్ సమయంలో సమర్పించిన డాక్టర్స్ మాత్రమే విధులు నిర్వహించాలని వేరే వారితో నిర్వహించేటట్లయితే ముందస్తు పర్మిషన్ తీసుకోవాలని, ఎవరైనా లింగ నిర్ధారణ చేసినట్లయితే జరిమానా విధించడంతో పాటు జైలు శిక్ష విధించబడ్తుందని, ప్రతినెల ఫారం ఎఫ్ లు వారికి కేటాయించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమర్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విద్యా బోధకులు కటకం భూమేశ్వర్ తరాల శంకర్ పాల్గొన్నారు.

# పొలం బాటలో రైతుల చెంతకు విద్యుత్ యంత్రాంగం

**-ఇబ్రహింపట్నం విధ్యుత్ శాఖ ఇంజనీర్ సతీష్**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (09) :** పొలం బాట లో రైతుల చెంతకు విద్యుత్ యంత్రాంగం వచ్చి వారి సమస్యలు పరిష్కారం చేస్తుదనీ జగిత్యాల జిల్లా ఇబ్రహిం పట్నం విధ్యుత్ శాఖ ఇంజనీర్ సతీష్ అన్నారు.గురువారం జగిత్యాల జిల్లా విధ్యుత్ శాఖ అదికారి సుదర్శనం, మెట్ పల్లి డిఈ మధుసూదన్ అదేశాల మేరకు ఇబ్రహీంపట్నం మండలంలో కేశాపూర్ గ్రామంలో పొలం బాట కార్య క్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఎఇ విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త లు గురించి అవగాహనా కల్పించారు, కెపాసిటర్లు ఉపయోగం వలన విద్యుత్ ఆదా గురించి రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు ఎమైన సమస్యలు ఉంటే పరిష్కారానికి చర్యలు చేపట్టాడతమి ఎఇ సుచించారు.



ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాసరి పోశేట్టి, లైన్స్పెక్టర్ గంగాధర్, లైన్మెన్ గట్ల శ్రీధర్,అన్మడ్ రాము ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలో చేరిన కాంగ్రెస్ నేత




**చురకలు విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 9 :** కేంద్రంలోని నరేంద్ర మోడీ సారథ్యంలోని బీజెపి పార్టీ కి అకర్షితులై పలువురు నేతలు బీజేపీలో చేరుతున్నారు. జగిత్యాల రూరల్ మండలం లోని హబ్సిపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలేటి రమణా రెడ్డి బీజెపి జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు సమక్షంలో బీజెపి పార్టీలో చేరారు. జిల్లా అధ్యక్షులు బీజెపి కండువా కప్పి రమణా రెడ్డిని పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా యాదగిరి బాబు మాట్లాడుతూ నరేంద్ర మోడీ, అమిత్ షా ల నాయకత్వానికి అకర్షితులై బీజెపి లో చేరుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు బీజెపి బలోపేతానికి కృషి చేయాలని యాదగిరి బాబు కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు సత్యనారాయణ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి,జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి, నాయకులు రాగిళ్ల సత్యనారాయణ, రూరల్ మండల అధ్యక్షులు రమేష్, ఉపాధ్యక్షులు గంగాధర్, అంకతి నారాయణ, కంది అంజిరెడ్డి, బొడ్డు గంగన్న, శ్రీనివాస్, శ్రీకాంత్ తోపాటు పలువురు ఉన్నారు.

# గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహాకరం తీసుకోవాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 9 :** పోషణ మాస ఉత్సవాల లో భాగంగా గురువారం జగిత్యాల పట్టణంలోని అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల ప్రాముఖ్యత, పౌష్టికాహారం, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై తల్లులకు, గర్భిణీలకు ఐసీడీఎస్ సూపర్వైజర్ స్వరూపరాణి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ స్వరూపరాణి మాట్లాడుతూ రోజువారీ ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, సీజనల్ పండ్లు తీసుకోవాలన్నారు. ప్రతి రోజు భోజనం లో ఒక పూట చిరుధాన్యాలుతో కూడిన భోజనం ఉండేలా చూసుకోవాలని తెలిపారు.రక్త హీనత వల్ల జరిగే నష్టాల గురించి అవగాహనా కల్పించారు. అనంతరం గర్భిణీలకు సీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సాజిదా జరీనా, విజయలక్ష్మి, వంశీ ప్రియ, సాజిదా బేగం, ఆబియా బాను, రిజ్వానా, రిజ్వానా బేగం, ఆయాలు ఆశలు, గర్భిణీలు తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



## సమాచార హక్కు చట్టంపై అవగాహన





**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (09) :** సమాచార హక్కు చట్టం పైన ప్రతి ఒక్కరు అవగాహనా కలిగి ఉండాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశముల మేరకు గురువారం ఇబ్రహింపట్నం మండల కేంద్రం లోని రైతు వేదిక లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 5 నుండి 12 వరకు ఆర్టీఐ వారం జరుపుకొవటం పట్ల మండల స్తాయి సమావేశం మండల స్తాయి అధికారులు , మహిళా సంఘ సభ్యులు పాల్గొని సమాచార హక్కు చట్టం పట్ల అవగాహన , చట్టం యొక్క ప్రాముఖ్యత , చట్ట పరిదిలోకి వచ్చే అంశాలను గ్రామ స్తాయి వరకు తీసుకువెళ్ళ గలిగే విదంగా అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ వరప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్, ఎపియం ఎ శంకర్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిటిసి స్థానానికి నామినేషన్



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (09) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామ ఎంపిటిసి స్థానికి నాంపల్లి వెంకటాద్రి గురువారం ఇబ్రహింపట్నం మండల కేంద్రం లో క్ల స్టర్ -4 లో ఎన్నికల రిటర్నింగ్ అధికారి- 4 ఎ శ్రీనివాస్ కు నామినేషన్ పత్రలను అందచేశారు.నేడు 1 నామినేషన్ వచ్చిన ట్లు అదికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన జువ్వడి కృష్ణారావు



**చురకలు ప్రతినిధి కోరుట్ల,అక్టోబర్ 09 :** తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభవ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్లశ్రీధర్ బాబు ను హైదరాబాద్ లోని సచివాలయం లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు కలిశారు నియోజకవర్గం లో మొక్క జొన్నకొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించలని మంత్రి ని కోరగా వెంటనే స్పందించి న మంత్రి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తాం అని చెప్పారని కాబట్టి రైతులు మధ్య దళారీ లకు అమ్ముకోవద్దనిత్వరలో కొనుగోలు కేంద్రాలు ప్రారంబిస్తాముఅని ప్రభుత్వకొనుగోలు కేంద్రాల్లోనే రైతులు అమ్మాలని కోరారు.

# ఎస్.జి.ఎఫ్ అండర్ -14, 17 కరాటే పోటీలు ప్రారంభం

**-పోటీలను ప్రారంభించిన ఎస్ జి ఎఫ్ సెక్రటరీ చక్రధర్ రావు**



**చురకలు విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 9 :** జగిత్యాల జిల్లా కేంద్రం లోని పొన్నాల గార్డెన్స్ లో 69వ ఎస్.జి.ఎఫ్ కరాటే జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించడం జరిగిందని ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ చక్రదర్ రావు తెలిపారు.ఈ క్రీడా పోటీలను జగిత్యాల జిల్లా ఎస్.జి.ఎఫ్ సెక్రటరీ ప్రారంభించి మాట్లాడుతూ కరాటే తో ఆత్మవిశ్వాసం ఆత్మస్థైర్యం పెంపొందుతుందని తద్వారా కరాటే క్రీడా కారులు ఎన్నో ఉన్నత శిఖరాలను అవరోదిం చవచ్చని,రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందన్నారు .ఈ క్రీడా పోటీల్లో దాదాపుగా 150 మంది క్రీడాకారులు పోటీపడి ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయికి ఎంపిక య్యారని తెలిపారు.ఈ ఎంపిక పోటీల్లో పెటా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విశ్వప్రసాద్, అశోక్, మాజీ ఎస్ జి ఎఫ్ సెక్రటరీ లు శ్రీనివాస్, రాంనాయక్, పీడీలు రాజమల్లయ్య ,గంగాధర్, కరాటే కోచ్ లు మర్రిపెల్లి శ్రీనివాస్, లింగయ్య, కాంతారావు,పవన్ , నరేష్ ,ఆకాష్, శివ, గణేష్,తదితరులు పాల్గొన్నారు.

# హత్యకేసులో నిందితులకు జీవితఖైదు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 9 :**

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని మద్దునూరు గ్రామ శివారులోని గుట్ట ప్రాంతంలో 2021 ఫిబ్రవరి 20న జరిగిన మంచిర్యాల జిల్లా దండెపల్లి మండలం గూడెం గ్రామానికి చెందిన సూర దుర్గయ్య హత్య కేసులో నిందితులు ఇద్దరికి జీవితఖైదు, ఒక్కొక్కరికి రూ.15వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి నారాయణ తీర్పు వెలువరించారు. సూర దుర్గయ్యకు అదే గ్రామానికి చెందిన దారంగుల రాజేశం, దారంగుల రాజు అనే అన్నదమ్ములతో పాతకక్ష్యలు ఉండగా, 2021 ఫిబ్రవరి 17న దుర్గయ్య మద్యం సేవించి వస్తానని చెప్పి ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబసభ్యులు ఎక్కడ వెతికిన దుర్గయ్య ఆచూకీ లభించలేదు. 2021 ఫిబ్రవరి 20న జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం ముద్దునూరు గ్రామ శివారులో దుర్గయ్య మృతదేహం లభ్యమైంది. దుర్గయ్యను హత్య చేసిన నిందితులు దారంగుల రాజేశం, దారంగుల రాజులను పోలీసులు అదుపులోకి తీసుకోని విచారించి కోర్టు హజరుపర్చారు. కేసును విచారించిన న్యాయమూర్తి నారాయణ నిందితులు ఇద్దరు దుర్గయ్యను బండతో తలపై, మొఖంపై మోది హత్య చేసినట్లు రుజువు కావడంతో ఇద్దరికి జీవితఖైదు, ఒక్కొక్కరికి రూ.15వేల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరు శిక్ష నుండి తప్పించు కోలేరని, పోలీసులు, ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ, న్యాయ నిరూపణ చేసి ఖచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారన్నారు. ఈ కేసులో నిందితులకు శిక్ష పడడంలో కృషి చేసిన విచారణాధికారులు రాంచందర్ రావు, కోటేశ్వర్రావు, సిఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ శ్రీధర్, సిఎంఎస్ కానిస్టేబుళ్లు రాజు నాయక్, కిరణ్ కుమార్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్, బిజెపి నేతలు



**చురకలు విలేకరి,మెట్‌పల్లి,అక్టోబర్ 9 :** మెట్‌పల్లి మండలం మెట్ల చిట్టాపూర్ గ్రామానికి చెందిన భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీలకు చెందిన సుమారు 100 గిరిజన నాయకుల సంఘ, ఒడ్డెర సంఘం నాయకులు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని వారికి సూచించారు. అనంతరం జువ్వాడి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంజి రెడ్డి, చిట్టాపూర్ కాంగ్రెస్ నాయకులు ఆనంద్, చిరంజీవి, మహేష్, రవి, మోహన్ రావు, మహర్షి తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్లలో కాంగ్రెస్ వంచనలపై బాకీ కార్డుల పంపిణీ



**చురకలు ప్రతినిధి కోరుట్ల, అక్టోబర్ 09 :** కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను ఎండగడుతూ "కాంగ్రెస్ బాకీ కార్డులు" పంపిణీ చేశారు.

**ఎమ్మెల్యే విమర్శలు:**

కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చినా ఒక్కటీ నెరవేర్చలేదని ఆరోపించారు.

ఉచిత విద్యుత్ తగ్గింపు, పింఛన్లలో ఆలస్యం, ధాన్యం కొనుగోలులో అవ్యవస్థలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల హామీ అమలు కానివి కాంగ్రెస్ ద్రోహ పాలనకు నిదర్శనమన్నారు.బీఆర్ఎస్ కాలంలో వచ్చిన అభివృద్ధిని ప్రస్తుత ప్రభుత్వం నిలిపేసిందని మండిపడ్డారు.

**బీఆర్ఎస్ వైఖరి:**

కేటీఆర్ పిలుపు మేరకు "కాంగ్రెస్ బాకీ కార్డులు" ప్రజలకు అందించామని, ప్రజల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ బీఆర్ఎస్ పక్షాన నిలుస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గండ్ర రాజ నర్సింహారావు వర్ధంతి వేడుకలు



**చురకలు ప్రతినిధి కోరుట్ల, అక్టోబర్ 09 :** కోరుట్ల పట్టణంలో గండ్ర రాజ నర్సింహారావు 9వ వర్ధంతి వేడుకలను ఆయన సతీమణి శిల్ప, కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు.ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ జువ్వాడి నర్సింగరావు హాజరై నర్సింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం ఎనలేని కృషి చేసిన వ్యక్తి గండ్ర రాజ నర్సింహారావు" అని ఆయనను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాల నాయకులు, కార్యకర్తలు, గండ్ర రాజ నర్సింహారావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో పోషణమాసం



**చురకలు విలేకరి, జగిత్యాల,అక్టోబర్ 9 :** జగిత్యాల రూరల్ మండలంలోని జాబితాపూర్, గుల్లపేట గ్రామాల్లో గురువారం అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజశ్రీ గర్భిణీలు, బాలింతలకు చక్కెర, నూనె తగ్గించడంపై, తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ రాజశ్రీ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు నూనె, చక్కెరను తక్కువగా వాడాలని, ప్రతిరోజు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు కిచెన్ గార్డెన్ పై అవగాహన పెంచుకోవాలన్నారు. జనంతరం ఆటుకల పాయసం, బెల్లం, పల్లీలతో లడ్డులను చేయించారు. ఈ కార్యక్రమంలో డా సౌజన్య, అంగన్వాడీ టీచర్లు జమున, స్వరూప, కళావతి,శారద, స్వప్న, జమున, ప్రేమలత, తల్లులు,కిషోర బాలికలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నామినేషన్ల ప్రక్రియ పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు, అడిషనల్ కలెక్టర్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 9 :** హుజూరాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో జరుగుతున్న ఎంపీటీసీ, జడ్పిటిసి నామినేషన్ల ప్రక్రియను ఎన్నికల పరిశీల కులు మయాంక్ మిట్టల్, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పరిశీలిం చారు.కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, నామినేషన్ స్వీకరణ కేంద్రాల ను పరిశీలించి రిటర్నింగ్ అధికారులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పొరపాట్లకూ ఆస్కారం లేకుండా నిబంధనల ప్రకారం నామినేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## జువ్వాడి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**చురకలు ప్రతినిధి కోరుట్ల అక్టోబర్ 09 :** కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ జువ్వాడి నర్సింగరావు సమక్షంలో మాదాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దారిశెట్టి గణేష్ తన అనుచరులతో కలిసి బీజేపీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ చేరిక కార్యక్రమం మెట్టుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగింది. జువ్వాడి నర్సింగరావు స్వయంగా గణేష్ మరియు 25మంది కార్యకర్తలకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ముఖ్యంగా జువ్వాడి నర్సింగరావు-కృష్ణారావుల నాయకత్వం పట్ల ఆకర్షితులై పార్టీలోకి వచ్చామని గణేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు చేకూరి కృష్ణారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మల్లారెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ పడాలచ్చయ్య, దాసరి రాజేష్, మరిపెల్లి భూమయ్య, శంకర్, ఇమ్మడి మహేష్, బండి తిరుపతి, పన్నాల అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ వేణుగోపాల్, కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానందచారి, యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎలేటి మహిపాల్ రెడ్డి, మైనార్టీ విభాగం సహాయ కార్యదర్శి మహమ్మద్ రఫీ, మాజీ సర్పంచులు పుల్ల కృష్ణగౌడ్, కిషన్ గౌడ్, జెడిగంగ స్వామి, కాంగ్రెస్ నాయకులు గడ్డం లక్ష్మపతి రెడ్డి, జనార్ధన్, పోడేటి రవి తదితరులు పాల్గొన్నారు.



# అణగారిన వర్గాలకు,తుపాకులు కాదు...బ్యాలెటే పరిష్కారం

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 9 :** అణగారిన బహుజన వర్గాలకు, బందూకులు బుల్లెట్లు కాదు బ్యాలెట్ ముఖ్యమని గళం ఎత్తిన మహోన్నత వ్యక్తి కాన్సిరాం,తుపాకులు తయారు చేసే ఫ్యాక్టరీలో ఉన్నతస్థాయి సైంటిస్ట్ ఆఫీసర్‌గావిధులు నిర్వహిస్తున్న మాన్యవర్ కాన్షీరామ్,బహుజన రాజ్యం కోసం పనిచేశారని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు అన్నారు బహుజన్ సమాజ్ పార్టీ అధినేత కాన్షీరామ్ 19వ వర్ధంతి సందర్భంగా గురువారం గోదావరిఖని పట్టణంలోని తెలంగాణ అంబేద్కర్ ట్రస్ట్ భవన్లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో, ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాష్ట్ర జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులుమైస రాజేష్‌తో కలిసి కాన్సిరాం చిత్రపటానికి పూలమాలవేసి



ఘనంగా నివాళులర్పించారు అనంతరం వారితో కలిసి సమావేశంలో మాట్లాడారు,ఈ దేశంలో బహుజనులకు రాజ్యాధికారం వస్తేనే ఎస్సీలు ఎస్టీలు బీసీలు మైనార్టీలు ఇతర అనగారిన వర్గాలకు న్యాయం జరుగుతుందని నమ్మిన గొప్ప సిద్ధాంతకర్త కాన్షిరామ్ అని అన్నారు, పూణే తుపాకుల ఫ్యాక్టరీలో ఉన్నత,సైంటిస్ట్ అధికారిగా పనిచేస్తున్న కాన్షీరామ్ తాను తుపాకులు బుల్లెట్లు తయారు చేయడం కాదు బ్యాలెట్ తయారే భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ కు నిజమైన నివాళులు అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం రాజ్యాధికారమే ప్రధమ లక్ష్యంగా పనిచేసిన గొప్ప త్యాగశీలి సనాతన బ్రాహ్మణులకు నిలయమైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో బెహన్ మాయావతిని, నాలుగుసార్లు ముఖ్యమంత్రి చేసిన ఘనత కాన్సిరాం,కే దక్కుతుందన్నారు, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్ గద్దల శశిభూషణ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కోకన్వీనర్, ఆకునూరి బాలఅంకుస్, బూడిద సమ్మయ్య,బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాదే వెంకటేష్ సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు బొచ్చు శంకర్ పానుగంటి రాజలింగం సలిగంటి హరికృష్ణ, కలువల శ్రీనివాస్, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల సమ్మయ్య, ఓవర్ మాన్ కొవ్వూరి వెంకటేష్, నాయకులు సోతుకు శేఖర్ గాజుల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటించాలి

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 9 :** రైతులు సలహాలు సూచనలు పాటించిన నాడే అధిక దిగుబడి వస్తుందని పాలకుర్తి వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ అన్నారు.గురువారం విత్తనోత్పత్తి క్షేత్రాలను పాలకుర్తి వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ పరిశీలించారు.ప్రతి గ్రామంలో నాణ్యమైన విత్తనం' అనే కార్యక్రమం శ్రీకారం చుట్టారు.గురువారం కుక్కలగూడూరు గ్రామంలో ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం' కార్యక్రమంలో భాగంగా ఈ వానాకాలం జూన్ మొదటి వారంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన కేంద్రాల్లో అభివృద్ధి చేసిన నాణ్యమైన వరి రకాల (కె.ఎన్.ఎమ్ 1638 ,కె.ఎన్.ఎమ్ 118,కె.ఎన్.ఎమ్ 12510) మరియు పెసర (యం.జి.జి 295) విత్తనాలను ప్రతి రెవెన్యూ గ్రామానికి ఇద్దరు అభ్యుదయ రైతులకు మన పాలకుర్తి వ్యవసాయ శాఖ పంపిణీ చేయడం జరిగింది.రైతులు ప్రతి సీజన్లో విత్తనాన్ని కొనకుండా వరి మరియు పెసర రకాన్ని అభివృద్ధి చేసుకొని విత్తనాలుగా వాడుకుంటే, విత్తన పెట్టుబడి మిగలడమే కాకుండ అధిక దిగుబడులు పొందవచ్చన్నారు.ఈ



కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అదికారులు జే .సుష్మ , ఎం .యోజన అభ్యుదయ సాగు రైతు లింగయ్య క్షేత్రంలో పంట ఎదుగుదలను పాలకుర్తి వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ పరిశీలించారు.

# కాన్షీరామ్ పోరాటాలు చిరస్మరణీయం

**-ఘనంగా మాన్యశ్రీ కాన్షీరామ్ 19వ వర్ధంతి**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి,),అక్టోబర్ 09 :** మాన్యశ్రీ కాన్షీరామ్ 19వ వర్ధంతి వేడుకలను పెద్దపల్లిలో మాదిగ శక్తి జిల్లా అధ్యక్షులు కల్లెపల్లి రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి సురేందర్ సన్నీ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద గల కాన్షీరామ్ విగ్రహానికి



ఆయన పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా సురేందర్ సన్నీ,కల్లెపల్లి రవి మాట్లాడుతూ కాన్షీరామ్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని,ఆయన పోరాటాలు చిరస్మరణీయమని కొనియాడారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వారసత్వాన్ని అంది పుచ్చుకుని,పీడిత జనులను పాలకులుగా చూడాలన్న అంబేద్కర్ కలను నిజం చేసిన మహాయోధుడు కాన్షీరామ్ అని పేర్కొన్నారు. రామదాసియా చమార్ కులంలో పుట్టి సైంటిస్ట్‌గా ఎదిగి, బహుజన రాజ్యాధికారం కోసం కృషి చేసిన అసమాన వ్యక్తి కాన్షీరామ్ అని ప్రశంసించారు. అనంతరం సహజ కవి,సామాజిక రచయిత డాక్టర్ మంద భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాన్యశ్రీ కాన్షీరామ్ జయంతిని,వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. బహుజన రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు అలువాల రాజేందర్, రజక సంఘ పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి రామ్మూర్తి, బహుజన నాయకులు గద్దెల వినయ్ కుమార్,రాజన్న, సాతూరి అనిల్,కల్లెపల్లి అశోక్,కల్లేపల్లి కిషోర్, కల్లెపల్లి నెహ్రూ, వినోద్,పొలం సతీష్ పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గం ఎన్నిక

**చురకలు విలేకరి, బీర్పూర్, అక్టోబర్ 9 :** బీర్పూర్ మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి నర్సింహస్వామి గుట్ట కింద గురువారం మండల ఎలక్ట్రిషియన్, ప్లంబింగ్ కార్మిక సంఘ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా శంకుటాల జలపతి, ఉపాధ్యక్షునిగా గుమ్ముల రాజన్న, కోశాధికారిగా ఆడెపు మహేష్, ప్రధాన కార్యదర్శిగా చీర్నేని సురేష్ లు ఎన్నికయ్యారు. ఎన్నికైన



నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలనకు సంఘటితంగా పోరాడాలి

**-ఎసిపి గజ్జి కృష్ణ**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 9 :** డ్రగ్స్ నిర్మూలన కోసం సంఘటితంగా పోరాడాలని,సమాజ శ్రేయస్సుకోసం ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేసి మాదక ద్రవ్యాల నివారణకు పాటు పడాలని జిల్లా జడ్జి(డీఎల్ఎస్ఏ) స్వప్నా రాణి అన్నారు.జిల్లా కేంద్రంలో నశా ముక్త్ భారత్ అభియాన్ అద్వర్యం లో గురువారం అయ్యప్పగుడి చౌరస్తాలో విద్యార్థులతో కలిసి మానవహారం నిర్వహించారు.యువత మత్తుకు అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకుంటు న్నారని ప్యాషన్గా మొదలైన అలవాటు వ్యసనంగా మారి ప్రాణాలను హరించేస్తుం దని మత్తు ప్రభావం అంశాలపై విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీఐ కొండపాక ప్రవీణ్ కుమార్,ఎస్ఐ బుద్దె మల్లేష్, అడ్వకేట్ ఝాన్సీ, ఎఫ్ ఆర్ ఓ స్వర్ణలత,నశా ముక్త్ భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల,చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ ఉమ.సఖి సీఏ స్వప్న,డీహెచ్ ఈడబ్ల్యూ కోఆర్డినేటర్ అరుణతో పాటు మహిళా శిశుసంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

**-కమాన్‌పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 9 :** కమాన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవని కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన చురకలు ప్రతినిధి తో మాట్లాడారు. ముఖ్యంగా గుండారం రిజర్వాయర్ మరియు జూనియర్ కళాశాల తోపాటు పాఠశాల ఆవరణలో అలాగే రోడ్ల పక్కన చాలా చోట్ల మద్యం సేవిస్తున్నారని పెంచికలపేట సమ్మక్క సారక్క గద్దెల వద్ద సైతం మైనర్లు మద్యం సేవిస్తున్నట్లు తమ దృష్టికి వస్తుందని ఎప్పటికప్పుడు బ్లూ కోర్టు సిబ్బంది గస్తీ తిరగడం జరుగుతుందని పేర్కొన్నారు. వివిధ ప్రాంతాల్లో నిఘా పెంచడం జరుగుతుందని అలాగే ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే నేరుగా పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేసి తెలియజేయాలని అన్నారు వారి పేర్లు గోపికంగా ఉంచడం జరుగుతుందని ఎస్సై స్పష్టం చేశారు.

# ఉరి వేసుకుని వృద్ధుడు బలన్మరణం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట అక్టోబర్ 09 :** ఫిర్యాది అయిన రాపల్లి కళావతి, భర్త ఎల్లయ్య, వయస్సు 80 సంవత్సరాలు, కులం పద్మశాలి, గ్రామం సిరిసిల్ల ప్రస్తుతం ఎల్లారెడ్డిపేట అని తెలిపి నా తమ్ముడైన పోతు అంజయ్య,తండ్రి గాలయ్య,వయసు 76 సంవత్సరాలు,కులం పద్మశాలి అను అతనితో కలిసి ఎల్లారెడ్డిపేటలో ఉంటున్నదని, పోతు అంజయ్య కి ముగ్గురు కొడుకులు సంతానం కాగ అందులో పెద్ద కొడుకు అనారోగ్యంతో మరణించగా తన చిన్న కొడుకులిద్దరూ కుటుంబంతో కలిసి అమెరికాలో ఉంటున్నారు. పోతు అంజయ్య గత ఐదు సంవత్సరాల క్రితం నుండి మూత్ర,మల విసర్జన సంబంధించిన వ్యాధితో బాధపడుతుండగా హైదరాబాదులోని హాస్పిటల్ లో ఆపరేషన్ చేపించిన కూడా తగ్గక బీపీ షుగర్ ఎక్కువైనది, అంజయ్య భార్య గత సంవత్సరం అనారోగ్య సమస్యలతో చనిపోయినది. అప్పటినుండి పోతు అంజయ్య తన అనారోగ్య సమస్య మరియు భార్య చనిపోయిన విషయం గురించి ఆలోచిస్తూ జీవితంపై విరక్తి చెంది తన ఇంటిలోనే బెడ్రూంలో తనకు తానుగా చీరతో దూలానికి ఉరివేసుకొని చనిపోయినాడు అని దరఖాస్తుపై ఎల్లారెడ్డిపేట ఎస్సై కే రాహుల్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# జిపిఎఫ్ పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయండి

**-మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్**



**చురకలు ప్రతినిధి,హుజురాబాద్, అక్టోబర్, 09 :** తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు పనిచేస్తూ నెలవారి జీతములో నుండి ప్రతినెల జిపిఎఫ్ ఖాతాలో తన జీవితంలో నుండి కొన్ని డబ్బులు ప్రతినెల దాచుకోవటం జరుగుతుంది అవసరం ఉన్నప్పుడు ఎప్పుడైనా తీసుకోవచ్చని ఉద్దేశముతో ప్రతి ఉద్యోగి ప్రతినెల తన జీవితంలో నుండి నెలకు ఒక్కసారి జిపిఎఫ్‌లో జమ చేసుకుంటూ కుటుంబంలో ఏదైనా అవసరము ఉన్నప్పుడు కానీ ఏ ఉద్యోగి అయినా ఏదైనా వస్తువు కొనుగోలు చేసేటప్పుడు లేక పిల్లల చదువుల కొరకు పిల్లల పెళ్లిళ్ల కొరకు పిల్లలకు ఏదైనా వ్యాపారం చేయడానికి తల్లిదండ్రులు అనారోగ్యాలకు గురి అయినట్లు అయితే ఏదైనా ప్రవేట్ హాస్పటల్లో ట్రీట్మెంట్ కొరకు లేక నివాస స్థలము కొనుగోలు కొరకు నివాస స్థలము ఉన్నట్టయితే ఏదైనా ఇల్లు కట్టుకోవడానికి అవసరానికి అవసరం ఉంటుందని ప్రతినెల ప్రతి ఉద్యోగి జిపిఎఫ్ లో జమ చేసుకుంటారు జమ చేసుకున్న డబ్బు ఎప్పుడైనా తీసుకోవచ్చు అని ఉద్దేశముతో జిపిఎఫ్ ఖాతాలో జమ చేసుకుంటారు అవసరం ఉన్నప్పుడు ఆ శాఖలో ఉన్న అధికారికి దరఖాస్తు పెట్టినట్లయితే వారు బిల్లు తయారు చేసి సబ్ ట్రెజరీకి పంపియటం వలన ప్రభుత్వ ఉద్యోగి బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ అయినట్లయితే ఆ ఉద్యోగి రెండో రోజు వెళ్లి ఆ డబ్బులను తీసుకొని అవసరాల నిమిత్తం వాడుకోవడానికి అవకాశం ఉంటుంది కానీ గత రాష్ట్ర ప్రభుత్వం ఉన్నప్పుడు కూడా ఎన్నో రకాల పెండింగ్ బిల్లులను పెట్టడం జరిగింది రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన అప్పుడు ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన అన్ని రకాల సమస్యలు పరిష్కారమవుతాయని ఉద్యోగులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు కానీ ఈ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి కూడా ఇప్పటివరకు మేము దాచుకున్న జిపిఎఫ్ డబ్బులు కూడా మంజూరు చేయకపోవడం చాలా బాధాకరమైన విషయం అని తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల గజిటెడ్ నాన్ గజిటెడ్ ఉపాధ్యాయులు కార్మికులు మరియు పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న అన్ని రకాల ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన బిల్లులను వెంటనే మంజూరు చేయాలని రెండో వా పి ఆర్ సి జి పి ఎఫ్ సలండర్లు లీవ్ మెడికల్ బిల్స్ పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన అనేక రకాల బిల్లుల అన్నిటిని వెంటనే మంజూరు చేయాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న అన్ని క్యాటగిరి లకు సంబంధించిన ఉద్యోగులకు సంబంధించిన జిపిఎఫ్ బిల్లులను వెంటనే మంజూరు చేసి ప్రభుత్వ ఉద్యోగులను ఆదుకోవాలని నెలలు గడుస్తున్నప్పటికీ జిపిఎఫ్ బిల్లు మంజూరు కాకపోవడం చాలా బాధాకరమైన విషయం అని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు జోక్యం చేసుకొని వెంటనే ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన జిపిఎఫ్ అన్నిటిని వెంటనే మంజూరు చేయాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు.

# సదాశయ సేవలు భేష్..!

**- 17 ఏళ్లుగా విశేష కృషి**
**- అవయవ దానాలపై అసెంబ్లీలో చర్చిస్తా**
**- నా తమ్ముడి నేత్రాలను కూడా దానం చేశా**
**- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్**
**- అవయవ దాతల కుటుంబాలను సన్మానించిన ఎమ్మెల్యే**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 9 :** గోదావరిఖనిలోని సిమ్స్ మెడికల్ కాలేజీలో గురువారం సదాశయ ఫౌండేషన్ 17వ వార్షికోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఎల్ఏ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, అవయవ దాతల కుటుంబాలను శాలువాలు కప్పి జ్ఞాపికలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సదాశయ ఫౌండేషన్ గత 17 సంవత్సరాలుగా అవయవ శరీర నేత్ర దానాలపై విశేష కృషి చేస్తూ, ఎందరో బాధితుల్లో వెలుగులు పంచుతున్నారని,అలాగే శరీరదానాలతో వైద్య విద్యా పరిశోధనకు తోడ్పడుతూ గొప్ప సామాజిక సేవ చేస్తున్నారని ప్రశంసించారు. తన తమ్ముడు శైలేందర్ కూడా గుండెపోటుతో మరణిస్తే, కుటుంబ సభ్యులను ఒప్పించి, తమ్ముడి నేత్రాలను దానం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శరీర అవయవ నేత్ర దానాలను చేసిన కుటుంబ సభ్యులను శాలువా మెమొంటోలతో సత్కరించి అభినందనలు తెలిపారు. సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రవేశపెట్టిన తీర్మానాలను కార్యక్రమానికి వచ్చిన దాతల కుటుంబాలు ఆమోదించగా, స్పందించిన ఎంఎల్ఏ తప్పనిసరిగా వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో, చనిపోయిన ప్రతి ఒక్కరు అవయవ శరీర నేత్ర దానాలను చేసే విధంగా చట్టం చేయుటకు తనవంతు కృషి చేస్తానని, సదాశయ ఫౌండేషన్ కార్యాలయం కొరకు సింగరేణి సి & యం డి తో మాట్లాడతానని, గంగానగర్ సమీపంలో ఒక షెల్టర్ నిర్మిస్తామని, ఇందులో ఇతర అకాల మరణం చెందిన ఆప్తుల అంత్యక్రియలు చేసుకోవడానికి, ఇంటి సౌకర్యం కూడా లేనివారు తాత్కాలికంగా ఉపయోగించుకునేలా నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ప్రత్యేక నేత్ర సేకరణ కొరకు టెక్నీషియన్ కొరత గురించి మాట్లాడుతానని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కంటె మెరుగైన ప్రోత్సాహకాలను తెలంగాణ రాష్ట్రంలో ఇచ్చేందుకు ముఖ్యమంత్రితో చర్చించుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిమ్స్ మెడికల్ కాలేజీ ప్రొఫెసర్లు, హెచ్ఓడీలు డాక్టర్ అరుణ, డాక్టర్ శశికాంత్ కిరాగి, డాక్టర్ రణధీర్ తోపాటు ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పి.శ్యామ్ సుందర్ ఎల్ వి ఎఫ్ఐ బ్యాంక్ మేనేజర్ కిషన్ రెడ్డి, వాసన్ ఐ బ్యాంక్ మేనేజర్ అరవింద్ కుమార్, రామగుండం లయన్స్ క్లబ్ ప్రతినిధులు ప్రమోద్ కుమార్ రెడ్డి, పి.మల్లికార్జున్, కమాన్ పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, రామగిరి లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మహంకాళి స్వామి, మారెల్లి రాజిరెడ్డి, లయన్ త్రివేది, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు లింగమూర్తి, డాక్టర్ భీష్మాచారి, చంద్రమౌళి, ధీటి వెంకటస్వామి,వాసు, దళపతి, శంకర్రావు, నరహరి, పృథ్విరాజ్, కనకయ్య, వేణు, రాజు, సతీష్, కవిత, అనంతరాములు, మహేందర్ రెడ్డి, రమేష్, రాజు, ప్రభాకర్, టి.వాసుదేవ్ కుమార్, రాజకనకయ్య, సమ్మయ్య, బోళ్ళ చంద్రశేఖర్, రఘురాం, శారద, అన్నపూర్ణ, శంకర్ వివిధ ప్రాంతాల నుండి పాల్గొన్నారు.



## సమాజానికి చేసే సేవలు మన వ్యక్తిత్వానికి పునాదులవుతాయి

**-క్లబ్ డైరెక్టర్ లయన్ గంట వెంకటరమణ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 9 :** వ్యక్తిగత సేవ కార్యక్రమ దినోత్సవం పురస్కరించుకొని లయన్స్ క్లబ్ 320జి గవర్నర్ లయన్ కోదండరాం సింహరాజు గారి పిలుపు మేరకు లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం లయన్స్ క్లబ్ డైరెక్టర్ లయన్ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ సామాజిక సేవా కార్యకలాపాలకు ప్రాధాన్యతనిచ్చే ఒక ప్రత్యేక దినోత్సవం పుష్కరించుకొని లయన్స్ క్లబ్‌లు వి సర్వ్ "అనే నినాదంతో సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం జరుగుతుంది.లైన్స్ క్లబ్ సామాజిక బాధ్యతతో ముందడుగు వేస్తూ పేదవారికి అవసరమైన సమయంలో ప్రజలతో కలసి ఉండేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది. సేవ చేయడం ద్వారా మన గ్రామంలో, సంఘంలో చిన్నచిన్న మార్పులు తీసుకురావచ్చు అనేందుకు ఈ రోజు నిర్వహించిన ఈ కార్యక్రమం అందుకు నిదర్శనం అని తెలిపారు.ప్రతి ఒక్కరు తమకు తోచిన సహాయం తోటి వారికి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఎల్ సి ఐ ఎఫ్ కో ఆర్డినేటర్ మొల్మురి శ్రీనివాస్, ఆది అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ మహాత్మునికి నివాళులు అర్పించిన ఎంపీ గడ్డం వంశీ



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 9 :** ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశాల కోసం అమెరికా పర్యటనలో ఉన్న పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గౌరవనీయులు గడ్డం వంశీ కృష్ణ , న్యూయార్క్‌లోని యునైటెడ్ నేషన్స్ ప్రధాన కార్యాలయం వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎంపీ వంశీ కృష్ణ మాట్లాడుతూ – "అహింస, శాంతి, సత్యం అనే విలువలను ప్రపంచానికి పరిచయం చేసిన మహాత్మా గాంధీ గారి ఆలోచనలు నేటికీ ప్రపంచ దేశాలకు మార్గదర్శకాలు" అని పేర్కొన్నారు. భారతదేశ ప్రతినిధిగా ఐక్యరాజ్యసమితిలో పాల్గొనడం గర్వకారణమని, దేశం కోసం పని చేసే దిశగా తాను కట్టుబడి ఉన్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో భారతీయ ప్రతినిధులు మరియు ప్రవాస భారతీయులు కూడా పాల్గొన్నారు. కార్యక్రమం దేశభక్తి, గౌరవభావాలతో నిర్వహించబడింది.

## ఎంపిటిసి స్థానాలకు 2 నామినేషన్లు

**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 9 :** 1. శంకరపట్నం మండలం కన్నాపూర్ ఎంపీటీసీ స్థానం – నామినేషన్ వేసిన వారు "రెడ్డి కుమార్".

2. శంకరపట్నం మండలం మెట్పల్లి ఎంపీటీసీ స్థానం – నామినేషన్ వేసిన వారు "గొట్టే మధు"

జడ్పిటిసి స్థానానికి 1 నామినేషన్

వి.సైదాపూర్ జెడ్పిటిసి స్థానానికి నామినేషన్ వేసిన వారు "అరుణ లంకదాసరి"

పై ముగ్గురు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుండి నామినేషన్ వేశారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**చురకలు విలేఖరి వీణవంక అక్టోబర్ 09 :** వీణవంక మండల పరిధిలోని కోర్కల్ గ్రామంలోనీ మానేరు వాగు నుంచి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు, ట్రాక్టర్లను స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ యజమాని పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై తెలిపారు.

# జడ్పీటిసి, ఎంపీటీసీ నామినేషన్లను పకడ్బందీగా నిర్వహించాలి

**-నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**చురకలు విలేకరి, మల్లాపూర్, అక్టోబర్ 9 :** స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం నోటీఫికేషన్ జారీ చేయగా నేటి నుంచి జెడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ ప్రక్రియ ప్రారంభించగా మొదటి విడుతగా 10 జెడ్పీటీసీ, 108 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలను జరుగనున్నాయి.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఎన్నికలను పకడ్బదీగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేసి



నామినేషన్ ప్రక్రియ జరుగుతున్న తీరును మల్లాపూర్ మండల కేంద్రం లను సందర్శించి పలు సూచనలిచ్చారు. ఎలాంటి పోరపాట్లు జరుగకుండా నామినేషన్లు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. నేటి నుంచి మూడు రోజుల పాటు మొదటి విడుత నామినేషన్లను స్వీకరించబడుతుంద న్నారు. చివరి రోజు ఎక్కువ మంది నామినేష్లే వేసే అవకాశం ఉన్నందున అధికారులు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పోటీ చేసే అభ్యర్థులు ముందుగానే నామినేషన్లు వేసుకోవాలని కోరారు. చివరి సమయంలో ఏదైనా పోరపాటు జరిగితే నామినేషన్ తిరస్కరణకు గురవుతుందని అభ్యర్థులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని, అభ్యర్తులు సలహాలు, అందేహాలు అడిగి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి రాజాగౌడ్, కోరుట్ల,మెట్‌పల్లి ఆర్డీవోలు జీవాకర్ రెడ్డి, శ్రీనివాస్, తహసీల్దార్ రమేష్, ఎంపీడీవో శశి కుమార్ రెడ్డి, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న రేవంత్ ప్రభుత్వం

**-బిజెపి రాష్ట్ర సీనియర్ నేత కొట్టే మురళి కృష్ణ**

**చురకలు ప్రతినిధి కరీంనగర్, అక్టోబర్ 09 :** రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత కొట్టే మురళీకృష్ణ మండిపడ్డారు. గురువారం రోజున కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని ఘాటుగా విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీ కి ఎన్నికల్లో ఘోర పరాజయం పాలయ్యే అవకాశం ఉందని,ప్రజా వ్యతిరేకత ఎక్కువగా ఉండడంతో



రేవంత్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతుందన్నారు.ముఖ్యంగా బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధితో కాంగ్రెస్ సర్కార్ పనిచేయడం లేదని,కేవలం కోర్టుల్లో హడావిడి చేస్తూ,అసలు అంశాన్ని పక్కదోవ పట్టించే రాజకీయాలను కాంగ్రెస్ చేస్తుందని ఆయన ఫైర్ అయ్యారు.స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో గందరగోళ పరిస్థితులను సృష్టించిన కాంగ్రెస్ పార్టీ ముందు ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే స్థానిక సంస్థల ఎన్నికల గందరగోళంపై కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలు,బీసీ రిజర్వేషన్ విషయంలో ప్రజల్ని నమ్మించి మోసం చేసేందుకే కోర్టుల వద్ద మంత్రులు హడావిడి చేస్తున్నారని, నిన్న హైకోర్టు వద్ద మంత్రుల హడావుడి సినిమా హైడ్రామను తలపించిందనీ ఆయన విమర్శించారు.స్థానిక సంస్థలను నిర్వహించాలనే ఆలోచన కాంగ్రెస్కు లేదని,పార్టీ పరంగాఎన్నికల ప్రక్రియను ఇంతవరకు ప్రారంభించనిచని విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని కోరారు.ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలు నియోజకవర్గ ఇన్చార్జులు నాయకులకే ఎన్నికల నిర్వహణపై అనుమానాలు ఉన్నాయన్నారు.ఎన్నికలు జరగవని వారి పార్టీ క్యాడర్ కు కాంగ్రెస్ నాయకులే చెప్తున్నారని,కోర్టులో కేసులు వేయించింది కాంగ్రెస్ పార్టీ ఫీజులు చెల్లించింది కాంగ్రెస్ నాయకులే నని ఆయన ఆరోపించారు.

# ఓటు చోరీపై సంతకాల సేకరణ



**-హాజరై మాట్లాడిన సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**చురకలు ప్రతినిధి కరీంనగర్, అక్టోబర్ 09 :** ఓటు చోరీ పై పలు డివిజన్లలో సంతకాల సేకరణ చేపట్టారు.ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ దేశ వ్యాప్తంగా చేస్తున్న ఓటు చోరీని అరికట్ట డానికి రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఉద్యమంలో భాగంగా అన్ని ప్రాంతాలలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టామని ప్రజ లు దీంట్లో భాగస్వామ్యం అవుతున్నారని నరేందర్ రెడ్డి అన్నారు.నగరంలోని అన్ని డివిజన్లలో జరుగుతుందని అనుకున్న దానికంటే ఎక్కువ ప్రజల నుంచి స్పందన వస్తుందని నరేందర్ రెడ్డి అన్నారు.మల్కాపూర్ 16 డివిజన్ లో స్థానిక నాయకుడు బొమ్మ ఈశ్వర్ గౌడ్ మరియు డివిజన్ అధ్యక్షుడు కాశీపాక శంకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మడుపు మోహన్,శ్రవణ్ నాయక్, పండుగ సాయి,కొక్కు సందీప్, గొర్రె పోచమల్లు,బొమ్మ సత్యనారాయణ, తొర్తి శ్రీనివాస్, కాసారపు ఎల్లాగౌడ్, తొర్తి మహేష్ పాల్గొన్నారు.20 వ ఇందిరమ్మ కాలనీ లో ఆస్తాపురం రమేష్ మరియు లత ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆస్తా పురం తిరుమల, పర్వతం మల్లేశం,గుండాటి శ్రీనివాస్ రెడ్డి, మిర్యాల శ్రీధర్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజలు



**-చివరి లబ్ధి దారుడి వరకు ఇందిరమ్మ ఇండ్లిస్తాం**
**-సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**చురకలు ప్రతినిధి కరీంనగర్, అక్టోబర్ 09 :** రేకుర్తి బుడిగె జంగాల కాలనీలో పలువురు ఇందిరమ్మ ఇండ్ల లబ్దారుల ఇండ్లకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇల్లిస్తామని ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం భూమి ఉన్న చివరి లబ్దిదారుని వరకు ఇండ్లు మంజూరు చేస్తుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.కరీంనగర్ నియోజక వర్గంలో ఆలస్యమైనందున అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ఇంకా పూర్తి కాలేదని మిగిలిన అర్హులకు ఇండ్లు మంజూరు చేస్తామని నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.భూమి పూజ చేసుకున్న లబ్ధిదారులు తూర్పలా పోచవ్వ,పర్వతం స్వప్న,కళ్లెం అంజవ్వ, చింతల లక్ష్మి.ఈ కార్యక్రమంలో అస్తపురం రమేష్, పర్వతం మల్లేశం,అస్తపురం తిరుమల, మ్యాక శ్రీనివాస్,దుబ్బుల రాజయ్య, లింగంపల్లి లచ్చాయ్యా తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న ఫీజులను చెల్లించాలి

**-నిరసన తెలిసిన బెస్ట్ అవలేబుల్ స్కూల్ విద్యార్థులు**



**చురకలు విలేకరి,ఎండపల్లి,అక్టోబర్ 9 :** బెస్ట్ జవలేబుల్ స్కూళ్లకు పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరుతూ గురువారం ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు రాజీవ్ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు,వారి తల్లిదండ్రులు మాట్లాడుతూ బెస్ట్ అనలేబుల్ స్కూళ్లలో చదువుతున్న విద్యార్థుల ఫీజులను ప్రభుత్వం చెల్లించకపోవడంతో విద్యార్థులను స్కూళ్ల యాజమాన్యాలు ఇంటికి పంపిస్తున్నాయని,దీంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందన్నారు.విద్యార్థులు,వారి తల్లిదండ్రులు రోడ్డుపై బైఠాయించడంతో రోడ్డుపై వాహనాలు నిలిచిపోవడంతో సమాచారం అందుకున్న వెల్గటూర్ ఉమాసాగర్ సంఘటన స్థలానికి చేరుకొని వారితో మాట్లాడి వారిని శాంతింపజేశారు.

# ఉచితంగా ఫైబ్రోస్కాన్ పరీక్షలు

**-ఆదిత్య ఆసుపత్రి సత్కార్య కార్యక్రమం**



**చురకలు ప్రతినిధి కోరుట్ల,అక్టోబర్ 9 :** కోరుట్ల పట్టణంలోని ఆదిత్య ఆసుపత్రిలో కాలేయ వ్యాధుల నిర్ధారణకు ఉపయోగపడే ఫైబ్రోస్కాన్ పరీక్షలను గురువారం ఉచితంగా నిర్వహించారు.సాధారణంగా పెద్ద నగరాల్లో రూ.6500 వరకు ఖర్చు అయ్యే ఈ పరీక్షలను గ్రామీణ ప్రాంత ప్రజల సౌకర్యార్థం ఉచితం గా అందించినట్లు ఆసుపత్రి వైద్యులు డాక్టర్ వి.వి.రంగనాథ్ తెలిపారు.జంక్ ఫుడ్స్, ఆయిల్ ఫుడ్స్ తీసుకోవడం మానుకోవాలని,ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లతో కాలేయాన్ని సంరక్షించుకోవాలని ఆయన సూచించారు.కాలేయ వ్యాధి లక్షణాలు ఉన్నవారు మందు,మాంసాహారం నుండి దూరంగా ఉండడం మంచిదని డాక్టర్ రంగనాథ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి నిర్వాహ కులు ఎండి ఇక్బాల్,తరుణ్,ఆరిఫ్ తదితరులు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాబలం ఉన్న అభ్యర్థులకే పార్టీ టికెట్లు

**-పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 9 :** ప్రజా బలం గెలిచే అభ్యర్థులకే కాంగ్రెస్ పార్టీ టికెట్లు ఇవ్వడం జరుగుతుందని పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్, రామగిరి మండలాల స్థానిక సంస్థల పరిశీలకులు జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. గురువారం రామగిరి మండలంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా అంతటి అన్నయ్య గౌడ్ హాజరయ్యారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సూచన మేరకు రెండు మండలాల్లో అభిప్రాయ సేకరణ నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. పార్టీకి కష్టపడి ప్రజల మద్దతు ఉన్నవారికి ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. అభ్యర్థులను ఎంపిక చేసి మంత్రి శ్రీధర్ బాబుకు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆయా అభ్యర్థులను మంత్రి ఎంపిక చేసి బీఫాంలో అందజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారదర్శకమైన పాలన కోసమే సమాచార హక్కు చట్టం

**-అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 9 :** ప్రభుత్వ శాఖలలో పారదర్శకమైన పాలన అందించేందుకే సమాచార హక్కుచట్టం రూపొందించారని అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ అన్నారు.గురువారం కలెక్టరేట్ ఆడిటోరియంలో సమాచార హక్కు చట్టం-2005 అమల్లోకి వచ్చి 20 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో ఈ నెల 5 నుండి 12వ తేదీ వరకూ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమాచార హక్కు చట్టం వారోత్సవాల్లో భాగంగా జిల్లాస్థాయి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ మాట్లాడుతూ 2005లో అమల్లోకి వచ్చిన సమాచార హక్కు చట్టంతో పాలనలో పారదర్శకత పెరిగిందన్నారు. జవాబుదారీతనం, పారదర్శకంగా పనిచేసేందుకు సమాచార హక్కు చట్టం దోహదపడుతుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలు కోరే సమాచారాన్ని అందించడంలో పిఐవో, ఏపీవోల బాధ్యత కలిగి ఉంటారని,వారు చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు.సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలు కోరిన సమాచారం అందించాలన్నారు.ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం-2005లోని అంశాలు, ఆర్టీఐ దరఖాస్తు విధానం, దరఖాస్తుల స్వీకరణ, దరఖాస్తు ఫీజు, దరఖాస్తుదారుకు ఇవ్వాల్సిన సమాచారం, పీఐవో, ఏపీఐవో ల బాధ్యతలు, తదితర అంశాలపై సమాచార హక్కు చట్టం రిసోర్స్ పర్సన్ జి. కిషన్ అధికారులు, పీఐవో, ఏపీఐవోలకు క్షుణ్ణంగా వివరించారు.ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టాన్ని పారదర్శకంగా అమలు చేస్తామని జిల్లా అధికారులు, పిఐవోలు, ఏపీఐవోలతో అడిషనల్ కలెక్టర్ సమక్షంలో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్ ప్రకాష్, ఏవో సుధాకర్, కరీంనగర్ ప్రాంతీయ శిక్షణ కేంద్రం కోఆర్డినేటర్ రాంబాబు, ఈడిఎం శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ కార్యాలయాల పీవోలు, ఏపీఐవోలు, అధికారులు పాల్గొన్నారు.

# ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో భారత ప్రతినిధిగా ఎంపీ వంశీ కృష్ణ



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (పెద్దపల్లి) అక్టోబర్ 9 :** ఐక్యరాజ్య సమితి సమావేశాల్లో భారతదేశం తరపున పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ ప్రాతినిధ్యం వహించారు.న్యూయార్క్‌లో జరుగుతున్న 80వ ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో భారత ప్రతినిధి బృందం తో కలిసి పాల్గొన్నారు.ఇందులో సీనియర్ పార్లమెంటరీ నేతల నేతృత్వం లో భారత శాశ్వత మిషన్ వద్ద వివిధ అంతర్జాతీయ సమావేశాలు, ద్వైపాక్షిక చర్చలు,థీమ్ ఆధారిత చర్చల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రపంచ వేదికపై భారత ప్రజాస్వామ్య విలువలు, సంభాషణ, సమానత్వం, సహకార భావనలను ప్రతిబింభించేలా తెలియ జెప్పారు.ఈ సందర్శనలో ప్రధానమైన అంశాలపై చర్చలు జరిగినట్లు పేర్కొన్నారు.స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు,పేదరిక నిర్మూలన, వాతావరణ మార్పు, శుద్ధ శక్తి వనరుల సమాన ప్రాప్తి, విద్య, నైపుణ్యాభివృద్ధి,ఉపాధి సృష్టి, ప్రపంచ శాంతి,భద్రత రక్షణ సహకారంపై చర్చినట్లు తెలిపారు. భారతదేశాన్ని ఐక్యరాజ్యసమితిలో ప్రాతినిధ్యం వహించడం తనకు గర్వకారణమన్నారు. మన దేశ శాంతి,సమానత్వం,విద్య, స్థిరమైన అభివృద్ధి పట్ల అంకితభావంతో ముందుకు సాగుతుందన్నారు.ఒకే ప్రపంచమంతా వసుదైక కుటుంబంలా ఉండాలనే దృక్పథంతో భారతదేశం ప్రపంచ ఐక్యతకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు.దశాబ్ద కాలం తర్వాత భారత పార్లమెంట్ నుండి మల్టీ-పార్టీ ప్రతినిధి బృందం ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశాల్లో పాల్గొనడం చారిత్రాత్మక పరిణామంగా భావించ బడుతోందని అన్నారు.ఇది భారత ప్రజాస్వామ్య బలాన్ని,తెలంగాణ ప్రజల గర్వాన్ని, పెద్దపల్లి ప్రతినిధి పాత్రను అంతర్జాతీయ వేదికపై చాటిచెప్పిన ఘనత తనకు దక్కడం గర్వంగా భావిస్తున్నట్లు ఎంపీ వంశీకృష్ణ మీడియా కు ఇచ్చిన ప్రకటనలో పేర్కొన్నారు.

# పిల్లలకు అయోడిన్ తప్పనిసరి అవసరం : సిడిపిఓ వాణిశ్రీ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 9 :** అయోడిన్ లోపం వల్ల పిల్లలకు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తు తాయి అందువలన పిల్లలకు అయోడిన్ తప్పనిసరిగా వాడాలి అని ఐ సి డి ఎస్ ధర్మపురి సి డి పి ఓ వాణిశ్రీ అన్నారు. గురువారం బీర్పూర్ మండల కేంద్రంలో ని ఎం ఆర్ సి ఆవరణలో పోషణ మాసంలో భాగంగా అయోడిన్ చక్కెర వాడకాల పైన ధర్మపురి ఐ సి డి సిడిపిఓ బి వాణిశ్రీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగాసిడిపిఓ వాణిశ్రీ మాట్లాడుతూ పెద్దవాళ్లలో జుట్టు రాలడం థైరాయిడ్ హైపోథైరాయిడిజం మానసిక సమస్యలు గుండె సమస్యలు గర్భధారణ సమస్యలు కలుగుతాయని ,అలాగే పిల్లలలో మానసిక బలహీనత శారీరక ఎదుగుదల మందగించడం వినికిడి లోపం శారీరక వైకల్యాలు కలుగు తాయని అందువల్ల ప్రతి ఒక్కరూ అయోడిన్ కలిగి ఉన్న ఉప్పును వాడటం చాలా మంచిదని అని అన్నారు. అవసరమైతే వైద్యుల సలహా మేరకు అయోడిన్ సప్లిమెంట్స్ ని కూడా వాడవచ్చు అని వారు వివరంగా తెలియజేశారు. అనంతరం ఏ సి డి పీ ఓ మౌనిక మాట్లాడుతూ చక్కెర అధికంగా తీసుకోవడం వలన కలిగే నష్టాలను వివరించారు వారు చక్కెర శాతం పెరగడం వలన గుండె జబ్బులు బరువు పెరగడం టైప్ టు డయాబెటిస్ దంతాల సమస్య ఫ్యాటీ లివర్ చర్మవృద్ధాప్యం పేగు ఆరోగ్యం పై ప్రభావం శక్తి తగ్గడం మానసిక ఆరోగ్యం పై ప్రభావం ఇంకా చాలా రకాలైనటువంటి నష్టాలు శరీరంలో జరుగుతాయని అందువలన చక్కర శాతాన్ని చాలా తగ్గించాలని వారు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా పాల్గొన్నా ఎమ్మార్వో ఎంఈఓ లు మాట్లాడుతూ నేటి సమాజంలో అనారోగ్యంతో పాటు మానసిక ఒత్తిడితో కూడా చాలా కుటుంబాలు ఎంతో కష్టాలు పడుతున్నాయని ముందు జాగ్రత్తగా అన్ని సమస్యలు రాకుండా పరిష్కరించగలిగితే పిల్లలకు మంచి భవిష్యత్తును ఇచ్చిన వాళ్ళమవుతామని వారు తెలియజేశారు. బిర్పూర్ మండల సూపర్వైజర్ శైలజ మాట్లాడుతూ శరీరంలో విటమిన్లు పోషకాలు నీటి శాతం ఏది తగ్గినా కూడా చాలా రకాల సమస్యలతో కుటుంబం ఆర్థికంగా మానసికంగా కృంగిపోవడం జరుగుతుందని అందువలన ముందు జాగ్రత్తగా పరిశుభ్రమైన ఆహారం పరిశు భ్రమైన పరిసరాలు ఇంటి పరిధిలో పండించుకున్న కూరగాయలు తినడం వలన ఎంతో ఆరోగ్యాన్ని మనం చేకూర్చుకోగలమని అందరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ముఖ్యంగా కుటుంబంలో ఉన్న మహిళ శ్రద్ధ తీసుకోవడం వలన ఆ కుటుంబం ఎంతో ఆరోగ్యవంతంగా ఎదుగుతుందని ఆర్థికంగా నిలదొక్కుతుందని అన్నారు. చివరగా అన్నప్రాసన సామాజిక వేడుక నిర్వహిస్తూ ఏడు నెలల నుంచి తినిపించే ఆహారం ఎంత ముఖ్యమో అది బిడ్డ ఎదుగుదలకు ఎంతగా తోడ్పడుతుందో వివరిస్తూ అన్నప్రాసన యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, సుజాత,ఎం ఈ ఓ నాగభూషణం , హెల్త్ సూపర్వైజర్ తార, ఐసిడిఎస్ , షీ టీం పూజ, సఖి శారద , మహిళా సాధికారత గౌతమి, స్వప్న, అంగన్వాడీ టీచర్స్ ఆశ ఏ ఎన్ ఏం కళావతి గర్భిణీలు బాలింతలు తల్లులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల ఆర్డీవో కార్యాలయ సామాగ్రి జప్తు



**-ఆదేశాలు జారీ చేసిన జగిత్యాల కోర్టు**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 9 :** జగిత్యాల ఆర్డీవో కార్యాలయ సామాగ్రిని జప్తు చేయాలని గురువారం జగిత్యాల కోర్టు ఆదేశాలు జారీ చేసింది. పెద్దపల్లి- నిజామాబాద్ రైల్వే లైన్ కోసం జగిత్యాల ప్రాంత రైతుల నుంచి తీసుకున్న 100 ఎకరాల భూమిని తీసుకోగా,రైల్వే లైను కోసం తీసుకున్న భూములకు రైతులకు పరిహారం చెల్లించకపోవటంతో కార్యాలయ సామాగ్రిని జప్తు కోర్టు చేయాలని ఆదేశాలు ఇచ్చింది. 2006లో ఒక ఎకరా రూ.1.30 లక్షలు ప్రభుత్వం చెల్లించగా,ఆ పరిహారం చాలదని రైతులు కోర్టును ఆశ్రయించారు.హైకోర్టు, సుప్రీం కోర్టులోనూ రైతులకు ఎకరా రూ.15,97,200 చెల్లించాలని గతంలోనే ఆదేశాలు జారీ అయ్యాయి. కోర్టు ఆదేశించిన పరిహారం ఇవ్వక పోవటంతో గురువారం జగిత్యాల కోర్టు ఆర్డీఓ కార్యాలయ సామాగ్రిని జప్తు చేయాలని ఆదేశాలు జారీ చేయడం జిల్లాలో చర్చానీయంశంగా మారింది.

# ఏయ్ బిడ్డా.. ఇది నా అడ్డా

**-హుజురాబాద్‌లో నేడు ఈటల పర్యటన**

**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

బీజేపీలో కేంద్ర మంత్రి బండి సంజయ్, మల్కాజిగిరి ఈటల రాజేందర్ వర్గాల మధ్య జరుగుతున్న కోల్డ్ వార్ రోజుకోమలుపు తిరుగుతోంది. తాజాగా శుక్రవారం ఎంపీ ఈటల హుజురాబాద్ నియోజకవర్గంలో పర్యటించనున్నారు. అయన కమలాపూర్ తో పాటు వీణవంక మండల కేంద్రాల్లో బి జె పి కార్యకర్తలతోపాటు తన అనుచరులతో సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు అయన కార్యాలయం నుండి ప్రకటన విడుదలైంది. ఎన్నికలకు ఒకవైపు నోటిఫికేషన్ రావడం, హైకోర్టు స్టే రావడంతో ఎన్నికలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. అయితే.. ఎంపిటిసి జెడ్పిటిసి ఎన్నికల్లో ఈటల అనుచరులకు బిజెపి టికెట్లు దక్కుతాయా? లేదా? అనే చర్చ వివాదాన్ని రేపింది. ఈటల గతంలో హుజురాబాద్ కు ప్రాతినిధ్యం వహించినందున ఇక్కడి తన అనుచరులను కాపాడుకోవాలని, పట్టును నిలుపుకోవాలని భావించడం సహజమే. అయితే.. ఈటల, బండి వర్గాల మధ్య ప్రచ్ఛన్నపోరు జరుగుతున్న నేపథ్యంలో తన వర్గానికి రాబోయే స్థానిక ఎన్నికల్లో భరోసా ఇచ్చేందుకు.. భవిష్యత్తులో తాను అండగా ఉంటాననే సంకేతాలు ఇచ్చేందుకు, పరోక్షంగా హుజురాబాద్ తన అడ్డా అని సిగ్నల్స్ ఇచ్చేందుకే ఈటల మరోసారి నియోజకవర్గంలో పర్యటిస్తున్నట్లు ప్రచారం రాజకీయ వర్గాల్లో జరుగుతోంది. ఈటల రేపటి పర్యటనలో ఏం మాట్లాడతారు? కార్యకర్తలకు ఏం భరోసా ఇస్తారు? అనేది రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేపుతోంది.

**గంగాడి.. ఈ సారైనా వచ్చేనా?**

గతంలో ఈటల పర్యటించినప్పుడు జిల్లా అధ్యక్షునిగా ఉన్న గంగాడి కృష్ణారెడ్డి ఈటలను కలవలేదు. ఈటల పర్యటనకు గైర్హాజరయ్యారు. అయన ప్రస్తుతం బండి సంజయ్ వర్గంలో ఉన్నట్లు ప్రచారం ఉంది. గతంలో ఈటల.. గంగాడి సొంత మండలంగా వీణవంక వెళ్ళినప్పుడు కూడా రాలేదు. కానీ ఈటల బిజెపి నుండి ఎమ్మెల్యేగా ఉప ఎన్నికలో పోటీ చేసినప్పుడు గంగాడి కీలకంగా వ్యవహరించాడు. ప్రస్తుతం ఎందుకు దూరంగా ఉంటున్నాడు? ఈటల బీజేపీ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీ, అలాగే బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు కూడా. పార్టీ ప్రోటోకాల్ ఈసారైనా పాటిస్తాడా? లేదా? అనే చర్చ సొంత పార్టీలో జరుగుతోంది.

